క్లుప్తంగా

నేడు విద్యుత్‌కు అంతరాయం

ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేటలోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో కరెంట్ సరఫరాకు మంగళవారం ఉదయం 8.30నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని డీఈఈ శంకేశి మల్లికార్జున్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతుల్లో భాగంగా వసంతాపురం, రంగశాయిపేట, దూపకుంట గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

నేడు నీటి సరఫరా బంద్

వరంగల్ అర్బన్: వడ్డేపల్లి ఫిల్టర్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ ప్రాంతంలో నీటి లీకేజీలను అరికట్టడంలో భాగంగా మరమ్మతు పనులు కొనసాగుతున్న దృష్ట్యా మంగళవారం వడ్డేపల్లి కమాండ్ ఏరియాలో నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు బల్దియా ఈఈ బీఎల్.శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఫిల్టర్ బెడ్ పరిధిలోని ప్రాంతాలైన కాజీపేట, ప్రశాంత్‌నగర్, ఎన్‌జీఓస్ కాలనీల్లో నీటి సరఫరా ఉండదని పేర్కొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ



కాజీపేట: కాజీపేట జూబ్లీ మార్కెట్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కార్పొరేటర్ సంకు నర్సింగ్ సోమవారం నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. తన జన్మదిన వేడుకలను పురస్కరించుకుని 50మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో గబ్బెట శ్రీనివాస్, నయీం జుబేర్, పీ.సమ్మయ్య, నాగరాజు, బీ.సమ్మయ్య, వెంకటేశ్వర్లు, జగదీశ్వర్, లోకనాథం, వక్కల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాతు రమేష్‌కు కార్మిక జ్యోతి అవార్డు



హన్మకొండ: కార్మిక జ్యోతి అవార్డును టీఎస్ ఎన్పీడీసీఎల్ లైన్ ఇన్‌స్పెక్టర్, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ టీఎస్ ఎన్పీడీసీఎల్ శాఖ ఉపాధ్యక్షుడు రాతు రమేష్‌కుమార్ అందుకున్నారు. ఈమేరకు హైదరాబాద్‌లోని హరిహరా కళాభవన్‌లో ఆదివారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో రమేష్‌కుమార్‌కు లలిత కళా సమాఖ్య ప్రతినిధులు అవార్డు ప్రదానం చేశారు.

ప్రమాదవశాత్తు రైతు మృతి



భిక్షపతి మృతదేహం

హసన్‌పర్తి: ప్రమాదవశాత్తు పొలంలో జారిపడి ఓ రైతు మృతి చెందిన సంఘటన హసన్‌పర్తి మండలం జయగిరి గ్రామంలో సోమవారం జరిగింది. జయగిరి గ్రామానికి చెందిన పోగుల భిక్షపతి (65) సోమవారం వ్యవసాయ పనులకు వెళ్లి ప్రమాదవశాత్తు జారి కిందపడి మృతి చెందాడు. పోగుల సరోజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఐదుగురికి జైలు

కాజీపేట: కాజీపేట డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఐదుగురికి రెండు రోజుల పాటు జైలుశిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ విద్యాసాగర్ రావు తీర్పునిచ్చారు. స్థానిక సీఐ సుజాత కథనం ప్రకారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 16 మందిని కోర్టులో సోమవారం హాజరుపర్చినట్లు తెలిపారు. మొగిలిచర్ల ప్రశాంత్, లింగంపల్లి వినయ్ కుమార్, మంద రాజు, దేవర సమ్మయ్య, కస్తూరి రవిలకు రెండు రోజుల జైలు, 11 మందికి రూ.19,700 జరిమానా విధించినట్లు వివరించారు.

ఆటో - బైక్ ఢీ.. ఇద్దరికి గాయాలు

మామునూరు: వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిపై ఆటో - బైక్ ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన సోమవారం రాత్రి ఖిలా వరంగల్ మండలం మామునూరు చెరువు కట్ట సమీపం జాతీయ రహదారిపై జరిగింది. స్థానికుల కథనం ప్రకారం వరంగల్ 17వ డివిజన్ దూపకుంట గ్రామానికి చెందిన రాజు గాయపడ్డాడు.

మూడున్నర కిలోల కణితి తొలగింపు



హన్మకొండ చౌరస్తా: హనుమకొండలోని జులైవాడకు చెందిన కోరుట్ల స్వరూప కడుపులోని మూడున్నర కిలోల కణితిని తొలగించిన అత్యంత క్లిష్టమైన, అరుదైన సర్జరీని హనుమకొండలోని వేయి స్తంభాల గుడి ఎదురుగా ఉన్న శ్రీనివాస కిడ్నీ సెంటర్‌లో వైద్యులు నిర్వహించారు. ఈమేరకు ఆరోగ్యవంతంగా ఉన్న రోగిని సోమవారం డిశ్చార్జ్ చేసిన సందర్భంగా సర్జరీకి సంబంధించిన వివరాలను డాక్టర్ రాంప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. కోరుట్ల స్వరూప కడుపు నొప్పితో బాధపడుతూ శ్రీనివాస కిడ్నీ సెంటర్‌కు రాగా ఆమె కడుపులో పెద్ద కణితి ఉన్నట్లుగా వైద్యులు నిర్ధారించారు. సర్జరీ ద్వారా కణితిని తొలగించారు.

హనుమకొండ: అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న కళాకారులు



వరంగల్ ఏనుమాముల మార్కెట్‌లో గద్దర్ సంతాప సభలో మౌనం పాటిస్తున్న చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు



కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్డులో..



ప్రజా గాయకుడు గద్దర్‌కు ఘన నివాళి

ప్రజా గాయకుడు గద్దర్‌కు నగరవ్యాప్తంగా పలువురు సోమవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అణగారిన వర్గాల గొంతు మూగబోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



వెంకట్రామ జంక్షన్‌లో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, నాయకులు



వరంగల్ అబ్బనికుంటలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మడికొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు



నివాళులర్పిస్తున్న టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కదారి భోగేశ్వర్, తదితరులు



గద్దర్ మృతికి కాజీపేట చౌరస్తాలో శ్రద్ధాంజలి ఘటిస్తున్న టీటీడీపీ నాయకులు



జేబి కల్చరల్ ఆర్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటిస్తున్న రాజనాల శ్రీహరి, జడల శివ



పడమరకోటలో నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల ప్రతినిధులు



కాజీపేట బాపూజీనగర్‌లో..

వ్యాధి నిరోధక టీకాలు వేయించండి



పిల్లలకు వ్యాక్సినేషన్ చేస్తున్న సిబ్బంది



గిరిప్రసాద్‌నగర్ కాలనీలోని బస్తీ దవాఖానాలో..

నయీంనగర్: ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్-5లో భాగంగా వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోని, పాక్షికంగా వేయించుకున్న పిల్లలను గుర్తించి టీకాలు వేయించాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి.సాంబశివరావు తెలిపారు. సోమవారం నగరంలోని 54వ డివిజన్ పోచమ్మకుంట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్ర ధనుష్ -5 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆగస్టు 7 నుంచి 12, సెప్టెంబర్ 11 నుంచి 16, అక్టోబర్ 9 నుంచి 14 తేదీ వరకు ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ యాకూబ్ పాషా, డీఐఓ డాక్టర్ గీతాలక్ష్మి, డబ్ల్యూహెచ్‌ఓ సర్వేలెన్స్ వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్, పోచమ్మకుంట యూపీహెచ్‌సీ డాక్టర్ దీప్తి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఖిలా వరంగల్: ఐదేళ్లలోపు పిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని వరంగల్ డీఎంహెచ్‌ఓ వెంకటరమణ, స్థానిక కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ సూచించారు. గిరిప్రసాద్‌నగర్ కాలనీలోని బస్తీ దవాఖానాలో పిల్లలకు టీకా కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. డాక్టర్ అనూష, సామాజికవేత్త మండల పరశురాములు, ఉల్ఫత్, బోగి సురేష్ పాల్గొన్నారు.

12న 'చలో హైదరాబాద్'

కాశిబుగ్గ: 'అభి నహీతో కభీ నహీ' నినాదంతో సీపీఎస్ ఉద్యోగులు ఆగస్టు 12న చేపట్టే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఎస్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందుల జీవన్‌కుమార్ పిలుపునిచ్చారు. టీఎస్‌సీపీఎస్‌ఈయూ బాధ్యులు వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేద బోధన వైద్యశాలలో కార్యాచరణ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఆయుర్వేద ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగన్మోహనాచారి, టీఎస్ సీపీఎస్‌యూ డాక్టర్స్ సంఘం కార్యదర్శి డాక్టర్ వెంకటస్వామి, రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్, హనుమకొండ, వరంగల్ జిల్లాల కార్యదర్శులు శ్రీనివాస్, మధుసూదన్ పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌కు సహకరించాలి

ఎంజీఎం: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్‌తో ఈనెల 12వ తేదీన తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి సహకారం అందించాలని తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రతినిధులు కోరారు. ఈమేరకు ఆస్పత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌కు విజ్ఞప్తి చేశారు.

ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వని ప్రభుత్వాలు



మాట్లాడుతున్న కర్రె భిక్షపతి

మడికొండ: పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని హనుమకొండ జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి విమర్శించారు. మడికొండ, రాంపూర్‌లోని భూపోరాట కేంద్రాలను సందర్శించిన అనంతరం, కాజీపేట మండల కార్యదర్శి మునిగాల భిక్షపతి అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కర్రె భిక్షపతి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా పేదలు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, బొట్టు భిక్షపతి, మాలోతు శంకర్, దీన, జ్యోతి, సుమన్, ఐలయ్య, విజయ్, స్వామి, లక్ష్మి, స్వరూప పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతో మృతిచెందాడు

- చక్రవర్తి ఆస్పత్రి ఎదుట మృతుడి కుటుంబ సభ్యుల ఆందోళన

కాజీపేట: హనుమకొండలోని ఏకశిలపార్క్ సమీపంలోగల చక్రవర్తి ఆస్పత్రి ఎదుట సోమవారం మృతుడి కుటుంబసభ్యులు ఆందోళన నిర్వహించారు. ఐనవోలు మండలం పున్నేలు గ్రామానికి చెందిన బొంతు మహేశ్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ వారం రోజుల క్రితం చక్రవర్తి ఆస్పత్రిలో చేరాడు. సోమవారం మహేశ్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించాలని సూచించగా మార్గమధ్యలో మృతిచెందాడు. కాగా వైద్యుల నిర్లక్ష్యంతోనే మహేశ్ మృతిచెందాడని, చనిపోయాకే హైదరాబాద్‌కు తరలించారని కుటుంబసభ్యులు ఆగ్రహానికిలోనై ఆస్పత్రి ఫర్నిచర్, కిటికీలు, వాటర్ ఫిల్టర్‌ను ధ్వంసం చేశారు. దీనిపై ఆస్పత్రి ఎండీ డాక్టర్ తరుణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మహేశ్ చికిత్సకు శరీరం సహకరించకపోవడంతో మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్‌కు తీసుకువెళ్లాలని సూచించామని తెలిపారు. ఆస్పత్రిపై దాడి చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

కార్మికుల మహాధర్నాను జయప్రదం చేయాలి



వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

కరీమాబాద్: కార్మికుల హక్కుల పరిరక్షణకు ఈనెల 10వ తేదీన కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ పిలుపునిచ్చారు. శంభునిపేట లేబర్ అడ్డా వద్ద వాల్‌పోస్టర్‌ను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగ కార్మికులను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మణ్, జాన్‌పాల్, శ్రీనివాస్, నర్సింహ, పోశాలు, నరేష్, శివ, వంశీ, రాజు పాల్గొన్నారు.

అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్ల ఫలాలు దక్కాలి



మండల్‌కు నివాళి అర్పిస్తున్న శేషు, విద్యార్థులు

హన్మకొండ: అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్ల ఫలాలు దక్కినప్పుడే సామాజిక న్యాయం సాధించినట్లవుతుందని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ తిరునహరి శేషు అన్నారు. హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మండల్ డేను సోమవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీపీ.మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే ఓబీసీ ఎంప్లాయిస్ కార్యాలయంలో ఓబీసీ సంఘం సికింద్రాబాద్ డివిజన్ ప్రెసిడెంట్ ఆర్.రమేష్ అధ్యక్షతన మండల్ డే ఉత్సవాలను సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే ఓబీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ జోనల్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, జోనల్ మాజీ అధ్యక్షుడు సంతోష్‌కుమార్, పాక ఓంప్రకాష్, రాజు, శ్యామ్, రమేష్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు



మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్



వీసీలో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య, తదితరులు

హన్మకొండ అర్బన్/కరీమాబాద్ : హనుమకొండ జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు తీరుపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. హరితహారం లక్ష్యాల మేరకు నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, డీఎఫ్‌ఓ వసంత లావణ్య, డీఆర్‌డీఓ పీడీ శ్రీనివాస్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. వరంగల్ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్ శ్రీవత్స, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఓపెన్ స్కూల్ ఎంతో సులభమైనది



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, తదితరులు

విద్యారణ్యపురి: సార్వత్రిక విద్య ద్వారా టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు పొందాలని, ఓపెన్ స్కూల్ విద్య ఎంతో సులభమైనదని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఓపెన్ స్కూల్ ప్రాధాన్యతపై అవగాహనలో భాగంగా కలెక్టరేట్‌లో తన చాంబర్‌లో ఓపెన్ స్కూల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్‌రావుతో కలిసి అడ్మిషన్ల పోస్టర్, బ్రోచర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందరికి విద్యను అందించాలని ఉద్దేశంతో మధ్యలో చదువు మానేసిన వారికి ఓపెన్ స్కూల్‌తో అవకాశం కల్పిస్తోందని అన్నారు. అడ్మిషన్లకు ఈనెల 31వరకు అవకాశం ఉందని చెప్పారు.

వరద బాధితులను ఆదుకోవాలని ధర్నా



బాధితులతో కలిసి ధర్నా చేస్తున్న నాయకులు

వరంగల్ అర్బన్: ఇటీవల భారీ వర్షాలకు వరంగల్ నగరం అతలాకుతలమైందని, నిరుపేదల ఇళ్లు, వస్తువులు నీట మునిగిపోయాయని, బాధితులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్ డిమాండ్ చేశారు. బల్దియా ప్రధాన కార్యాలయం ఆవరణలో వరద బాధితులతో కలిసి సీపీఎం నాయకులు, కార్యకర్తలు సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ పాలక వర్గం బాధితులను ఆదుకోవడంలో సర్కారు పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. వరదల వల్ల రూ.427 కోట్ల నష్టం జరిగినట్లు అధికారులు ప్రకటించారని, వాస్తవానికి రూ.1,700కోట్ల జరిగిందని చెప్పారు. చెరువులు, కుంటలు, నాలాలు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించారని, అధికారులు చూసి, చూడనట్లుగా వ్యవహరించడం వల్ల ముంపు ముప్పు వాటిల్లుతుందని పేర్కొన్నారు. అనంతరం ఇన్‌చార్జ్ అడిషనల్ కమిషనర్ అనిసుర్ రషీద్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లా కార్యదర్శి రంగన్న, ముక్కెర రామస్వామి, నలింగంటి రత్నమాల, అరూరి కుమార్, సాగర్, యాదగిరి, బషీర్, దుర్గమ్మ, విజయ్, రేణుక, జ్యోతి, ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

స్లో లెర్నర్లపై వలంటీర్లు దృష్టి సారించాలి

కేయూ క్యాంపస్: ప్రభుత్వ పాఠశాలల్లోని స్లో లెర్నర్లపై దృష్టి సారించాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ సూచించారు. విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'పిల్లల కోసం' కార్యక్రమంలో భాగంగా వలంటీర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లకు సోమవారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆన్‌లైన్‌లో ఆమె ప్రసంగించారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు బోధన చేయాలని వలంటీర్లను కోరారు. మేడారం జాతరలో కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవలు మరువలేనివని ప్రశంసించారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 వేలమంది వలంటీర్లను పిల్లల కోసం కార్యక్రమంలో భాగస్వాములు చేస్తామన్నారు. ఈ సందర్భంగా కేయూ వీసీ రమేష్ మాట్లాడుతూ యువత తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏమీ లేదని అన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, పింగిలి కళాశాల ప్రిన్సిపాల్, పాలక మండలి సభ్యుడు డాక్టర్ చంద్రమౌళి, కళాశాల విద్య అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ డీటీ చారి మాట్లాడారు. కార్యక్రమానికి సంబంధించిన మాడ్యుల్ పుస్తకం 'పిల్లల కోసం' ఆవిష్కరించారు.

సంక్షిప్తంగా

కూరగాయల మార్కెట్‌లో రూ.56.60 లక్షలతో అభివృద్ధి పనులు

వరంగల్: వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని లక్ష్మీపురం మోడల్ కూరగాయల మార్కెట్‌లో రూ.56.60లక్షలతో క్యాటిల్ ట్రాప్, అండర్ డ్రెయినేజీ పనులు చేపట్టేందుకు ప్రతిపాదించినట్లు కమిటీ చైర్మన్ దిడ్డి భాగ్యలక్ష్మి తెలిపారు. సోమవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన ప్రత్యేక సమావేశంలో తీర్మానించారు.

విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలు సరికాదు

కరీమాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోకి డీఈఓ అనుమతి లేకుండా లోపలికి రావడానికి అనుమతి లేదంటూ విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన జారీచేసిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ల్యాదల్ల శరత్ డిమాండ్ చేశారు. ఈమేరకు వరంగల్ కలెక్టరేట్ ఎదుట సోమవారం నిరసన తెలిపారు.

ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడిగా రాజశేఖర్



వరంగల్: 14వ డివిజన్ ఎస్ఆర్‌నగర్‌కు చెందిన కేతిరి రాజశేఖర్‌ను ఎరుకల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కే.రాములు ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులను కుర్ర సత్యనారాయణ చేతుల మీదుగా రాజశేఖర్ అందుకున్నారు.

క్రమశిక్షణతోనే ఉన్నతమైన హోదా

మామునూరు: క్రమశిక్షణతోనే ఉన్నత స్థానం, హోదా దక్కుతుందని, ఐపీఎస్ హోదా దక్కడం సంతోషంగా ఉందని, ఈక్రమంలో ప్రజలకు మరింత ఉత్సాహంతో మెరుగైన సేవలందిస్తానని డీసీపీ క్రైమ్స్ అధికారి మురళీధర్(ఐపీఎస్) అన్నారు. వరంగల్ క్రైమ్స్ విభాగం డీసీపీ దాసరి మురళీధర్‌కు ఐపీఎస్ హోదా దక్కిన సందర్భంగా మామునూరు పోలీస్ శిక్షణ కళాశాలలో పీటీసీ ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ (ఎస్పీ) ఆధ్వర్యంలో ఆయనను సోమవారం సన్మానించారు.

ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలి

ఖిలా వరంగల్: ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లను ప్రభుత్వం తక్షణమే చేపట్టాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు వర్దెల్లి సతీష్‌కుమార్, కార్యదర్శి కాసుల శైలేంద్రకుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఖిలా వరంగల్ మధ్యకోటలో టీయూటీఎఫ్ 12వ ఆవిర్భావాన్ని సోమవారం నిర్వహించారు.

టీయూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

విద్యారణ్యపురి: తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని హనుమకొండ హంటర్‌రోడ్డులోని టీయూటీఎఫ్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను టీయూటీఎఫ్ గౌరవ అధ్యక్షుడు విజయపాల్‌రెడ్డి ఆవిష్కరించారు.

యంత్రాలతో యార్డులు శుభ్రం చేయాలి

వరంగల్: వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లోని యార్డులను క్లీనింగ్ యంత్రాలతో శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని మార్కెట్ గుమాస్తాల సంఘం అధ్యక్షుడు ఇనుముల మల్లేశం కోరారు. ఈమేరకు మార్కెట్ కార్యదర్శి రాహుల్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు.

వంటావార్పుతో జీపీ ఉద్యోగుల నిరసన

హసన్‌పర్తి: న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ ఉద్యోగులు వంటావార్పుతో నిరసన చేపట్టారు. ఈమేరకు హసన్‌పర్తి మండల పరిషత్ కార్యాలయం వద్ద జీపీ ఉద్యోగులు చేపట్టిన సమ్మె సోమవారం 33వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

రైల్వే ఆస్పత్రిలో తల్లిపాల వారోత్సవాలు

కాజీపేట రూరల్: తల్లిపాల వారోత్సవాలను కాజీపేట రైల్వే ఆస్పత్రిలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లక్ష్మీనర్సింహ ఆస్పత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ సంధ్యారాణి, రైల్వే ఆస్పత్రి సీనియర్ డీఎంఓ డాక్టర్ ఐ.నిరంజన్‌రావు పాల్గొని మాట్లాడారు. రైల్వే డాక్టర్లు ధీరజ్‌కుమార్, యాకూబ్, హరిబాబు, చీఫ్ ఫార్మసిస్ట్‌లు చింత తిరుపతి, హరీశ్, మురళి, లక్ష్మిప్రసాద్, చీఫ్ మ్యాట్రన్ రజియాబేగం, భిక్షపతి, మానస, గోపి పాల్గొన్నారు.

టెంట్ హౌస్ ఓనర్లకు చేయూతనివ్వండి

హన్మకొండ అర్బన్: టెంట్ హౌస్ ఓనర్లకు ప్రభుత్వం సాయం అందించి ఆదుకోవాలని కాకతీయ ట్రైసిటీ టెంట్ హౌస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గణేష్, ఓరుగంటి పూర్ణచందర్ కోరారు. నగరంలోని తారా గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర సరుకులకు అనుగుణంగా ఈనెల 7నుంచి టెంట్ హౌస్ సామాను కిరాయి ధరలు పెంచుతూ సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు.

పాపన్న జయంతిని నిర్వహించాలి

కాజీపేట: వలసవాదుల పాలనకు వ్యతిరేకంగా సబ్బండ జాతులను ఏకంచేసి వీరోచిత పోరాటంతో గోల్కొండ కోటను కైవసం చేసుకున్న సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను ప్రజలు వాడవాడలా ఘనంగా నిర్వహించాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొని సాంబయ్య పిలుపునిచ్చారు. కాజీపేట సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పాపన్న చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని సూచించారు.

మహాధర్నాను విజయవంతం చేయాలి

వరంగల్: కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఏఐయూసీ ఆధ్వర్యంలో ఈనెల 9, 10 తేదీల్లో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ పిలుపునిచ్చారు. ఈమేరకు మహాధర్నా వాల్‌పోస్టర్లను ఏనుమాముల మార్కెట్‌లో సోమవారం విడుదల చేశారు.

కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

కేయూ క్యాంపస్: తెలంగాణలోని యూనివర్సిటీల్లోని కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కుక్టా అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోథ్ డిమాండ్ చేశారు. ఇటీవల మూడు రోజులపాటు పాదయాత్రలో పాల్గొన్న కాంట్రాక్టు అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులు పరిపాలన భవనం ఎదుట సోమవారం సన్మానించారు. చందులాల్, అనిల్‌కుమార్, మధుకర్‌రావు, స్వప్న, విజయ్, కల్పన, లక్ష్మి, మంజుల, మధుశ్రీ, సంగీత్‌కుమార్, శ్రీనివాస్, శ్రీధర్‌రావు, నర్సింహరావు, జేత్యా పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

కాజీపేట: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి తెలంగాణ రాష్ట్రాన్నిచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవడానికి ప్రజలు సహకరించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల రమాకాంత్ రెడ్డి అన్నారు. యువజన కాంగ్రెస్ జాతీయ కమిటీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను 62వ డివిజన్ సోమిడి గ్రామంలో ఇంటింటికి తిరిగి సోమవారం ప్రచారం చేశారు.

ప్రొఫెసర్ బీర్ బహదూర్‌కు నివాళి

కేయూ క్యాంపస్: ఇటీవల హైదరాబాద్‌లో మరణించిన కేయూ బోటనీ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ బీర్ బహదూర్ మృతికి బాటనీ విభాగం బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు సోమవారం సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నిమిషం పాటు మౌనం పాటించి నివాళి అర్పించారు.

రవీంద్రనాథ్ ఠాగూర్‌కు నివాళి

హన్మకొండ: దేశానికి జాతీయ గీతాన్ని అందించిన గొప్ప కవి రవీంద్రనాథ్ ఠాగూర్ అని బీఆర్ఎస్ నాయకుడు చల్ల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. విశ్వకవి, నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతిని హనుమకొండ హనుమాన్‌నగర్‌లో సోమవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఠాగూర్‌కు నివాళులర్పించారు.

లలితాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఖిలా వరంగల్: అధిక శ్రావణ మాసోత్సవం సందర్భంగా వరంగల్ శివనగర్‌లోని సీతారామచంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలోని లలితాదేవి అమ్మవారికి సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకుడు వెంకటేశ్వర చారి, ఆర్య వైశ్య మహిళా ప్రతినిధులు ఓరగంటి విమల, సోమ చంద్రకళ, సోమ వందన ఆధ్వర్యంలో 33 వాయనాలతో పూజలు నిర్వహించారు.

తహసీల్దార్ భావ్‌సింగ్‌కు సన్మానం

కాజీపేట అర్బన్: కాజీపేట తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన భావ్‌సింగ్‌ను బీఆర్ఎస్ నాయకులు సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో బస్కె రాజేందర్, గడ్డం రవి, సారంగపాణి, ప్రతాప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ కార్పొరేటర్‌కు పలువురి పరామర్శ

మడికొండ: మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్ మాతృమూర్తి తొట్ల లచ్చమ్మ (80) అనారోగ్య సమస్యలతో ఇటీవల మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను వర్ధన్నపేట నియోజకవర్గ నాయకుడు కేఆర్.నాగరాజు పరామర్శించి మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పించారు.